జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

శనివారం | 28 | ఫిబ్రవరి | 2026 ◆ పేజీలు : 4



# భూదాన్ భూముల ఆక్రమణలో తొలగించిన ఇండ్లవారి సర్వే



- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- అర్హులైన పేదవారికి ప్రభుత్వం అండగా నిలుస్తుంది
- తొలగించబడిన ఇండ్లకు సంబంధించిన వారు సర్వే కు సహకరించాలి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఈ నెల 24న ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామ భూదాన్ భూముల ఆక్రమణలో తొలగించబడిన ఇండ్లకు సంబంధించి, వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వేను వెంటనే చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.తొలగించబడిన ఇండ్లకు సంబంధించిన వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వే చేపట్టుటకు జిల్లాలోని 14 మంది

మిగతా 2 లో...




# ప్రజలకు లబ్ధి చేకూరేలా కేంద్ర ప్రాయోజిత పథకాలను పకడ్బందీగా జిల్లాలో అమలు చేయాలి

- పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి
- కేంద్ర ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలి
- 10 వేల ఇందిరమ్మ ఇళ్లకు స్లాబింగ్ పూర్తి
- ఖమ్మం జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించి కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమీక్షించిన ఎంపి, జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ప్రజలకు లబ్ధి చేకూరేలా కేంద్ర ప్రాయోజిత పథకాలను జిల్లాలో పూర్తి స్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలనీ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో పార్లమెంట్ సభ్యులు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యేలు డాక్టర్ మట్టా రాగమయి, రాందాస్ నాయక్,నగర మేయర్ పునుకొల్లు నీరజ,ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి పాల్గొన్నారు. దిశ సమావేశంలో ప్రస్తుతం వారి శాఖల పరిధిలో అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలపై జిల్లా సంక్షేమ అధికారి, జీఏం పరిశ్రమలు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, మున్సిపల్ కమీషనర్ లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి,

మిగతా 2 లో...

# కొత్తూరు అభివృద్ధి చరిత్ర రాష్ట్రానికే ఆదర్శం

## - ఎమ్మెల్యే రాగమయి



- రేకుల కాలనీ నుండి... ఇందిరమ్మ రేవంత్ రెడ్డి కాలనీగా నామకరణం
- 67 ఇందిరమ్మ ఇండ్లు, సిసి కెమెరాలు ప్రారంభోత్సవాలు
- మాట ఇచ్చాం కట్టుబడి ఉన్నాం... అభివృద్ధి మా కర్తవ్యం ఎమ్మెల్యే

**సత్తుపల్లి ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి ):** కొత్తూరు గ్రామపంచాయతీ తెలంగాణ రాష్ట్రంలోనే అభివృద్ధిలో ఆదర్శంగా ఉందని,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గత ఆరు నెలల క్రితం పైలెట్ ప్రాజెక్టు కింద ఆ గ్రామపంచాయతీని ఎన్నుకున్నారు. అభివృద్ధిలో భాగంగా 67 ఇందిరమ్మ కాలనీ ఇండ్లను, కటికి నిరుపేదలకు మంజూరు చేశారు. వారు నివాసం లేక రేకుల షెడ్డు వేసుకొని వర్షం వచ్చినప్పుడు

మిగతా 2 లో...

# లిక్కర్ కేసులో కవిత నిర్దోషిగా తీర్పు.. కడిగిన ముత్యంలా వచ్చిన కవిత



**ఖమ్మం: ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి:** బిజెపి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పైన పెట్టిన లిక్కర్ అక్రమ కేసు కోర్టు కొట్టి వేయడంతో అరెస్ట్ నాడు కవిత కడిగిన ముత్యంలాగా వస్తానన్న ఆమె మాటలు నిజమయ్యాయి తాను ఏ తప్పు చేయలేదని న్యాయస్థానాల మీద నమ్మకం ఉందని తప్పకుండా పవిత్రంగా వస్తానని చెప్పిన విధంగానే కోర్టు విచారణలో లిక్కర్ కేసు కొట్టి వేయడం జరిగింది ఆనాడు ఆమె అరెస్టు అయినప్పుడు లిక్కర్ కుంభకోణంలో వందల కోట్లు దోచుకున్న లిక్కర్ రాణి కవితని అనేక విధాల వ్యక్తిగత మానసిక ఆరోపణలు చేసిన ప్రతిపక్ష నాయకులు కోర్టు తీర్పుతో ప్రత్యర్థులకు చంపచోళ్ళు అంది ఒక మహిళ తన దీటైన గుండె ధైర్యంతో కేసును ఎదుర్కొనీ సమాజానికి స్వచ్ఛమైన సంకేతాలు ఇచ్చి తాను ఏ తప్పు చేయలేదని ప్రజలకు చెప్పిన విషయమే ఇప్పుడు రుజువు అయింది ఆమె ఆత్మ విశ్వాసానికి నిబద్ధతికి నిదర్శనంగా కనిపిస్తుంది.

# ముందస్తు జాగ్రత్తలతో రోడ్డు ప్రమాదాల నివారణ

- పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ముందగా జాగ్రత్తలు పాటించడంతోనే రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టాలను తగ్గించాలనే సంకల్పంతో రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతిష్మాత్మకంగా పోలీసుశాఖ రూపొందించిన అరైవ్ ,అలైవ్ ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రియదర్శని ఇంజనీరింగ్ కాలేజ్ లో విద్యార్థులకు, ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదల్లో గాయపడిన వారు కుటుంబ పోషణకు పడుతున్న ఇబ్బందులు,అనుభవాలను బాధితులు పంచుకున్నారు.విద్యార్థులు ఆటో డ్రైవర్లు ఆటో యూనియన్లు, లారీ యూనియన్లు,కళాశాల అధ్యాపకులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. రోడ్డు భద్రత ప్రాముఖ్యతను ప్రతి పౌరుడి మనసులో బలంగా నాటేందుకే అరైవ్ అలైవ్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సురక్షితంగా గమ్యానికి

మిగతా 2 లో...

# భూదాన్ భూముల ఆక్రమణలో తొలగించిన ఇండ్లవారి సర్వే

(మొదటి పేజీ తరువాయి...)

తహశీల్దార్లకు ఆదేశాలు జారీచేసినట్టు కలెక్టర్ అన్నారు. సర్వే అత్యంత త్వరితగతిన పూర్తిచేయుటకు తహశీల్దార్లకు కలెక్టర్ ఆదేశాలు జారీచేసినట్టు తెలిపారు.సామాజిక, ఆర్థిక సర్వే పూర్తయిన తర్వాత అర్హులైన వారికి ప్రభుత్వాదేశానుసారం నివాస స్థల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు చర్యలు చేపడతామన్నారు.తొలగింపబడిన ఇండ్లకు సంబంధించిన వ్యక్తులు, వారి వారి గ్రామాల్లో అందుబాటులో ఉండి, సర్వేకు సహకరించాలని పేర్కొన్నారు.

# ప్రజలకు లబ్ది చేకూరేలా కేంద్ర ప్రాయోజిత పథకాలను పకడ్బందీగా జిల్లాలో అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

పీ.డీ జాతీయ రహదారులు, పి.డి. హౌసింగ్, విద్యుత్ శాఖ, మిషన్ భగీరథ అధికారులు నివేదికలు వివరించారు.పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం స్థానంలో నూతనంగా వచ్చిన వికసిత్ భారత్ జి రామ్ జి పథకం మార్గదర్శకాలు ప్రతి ప్రజా ప్రతినిధికి అందేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అందించే మధ్యాహ్న భోజన పథకం నాణ్యతను రెగ్యులర్ గా మానిటర్ చేయాలని అన్నారు.జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ద్వారా నడిచే వివిధ వైద్య సేవలలో ఉన్న ఖాళీలను తాత్కాలిక ప్రాతిపదికన భర్తీకి చర్యలు తీసుకోవాలని,ఖమ్మం ఆసుపత్రి మరమ్మత్తు, క్రిటికల్ కేర్ బ్లాక్, ఇతర మౌళిక వసతుల పనుల పురోగతి వివరాలు అందించాలని అన్నారు.జిల్లాలో ప్రైవెట్ ఆసుపత్రిలో అధికంగా సి సెక్షన్ ఆపరేషన్స్ జరుగుతున్నాయని, దీని పై కలెక్టర్ రివ్యూ నిర్వహించాలని అన్నారు.జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి పనులపై రిపోర్ట్ అందించాలని, సంబంధిత మంత్రితో సమావేశమయి నూతనంగా నిర్మించిన ఎన్ హెచ్ త్వరగా ఓపెన్ అయ్యేలా చూస్తామని అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు జిల్లాలోని ఐటిఐ,డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలోని విద్యార్థులకు పెద్ద ఎత్తున ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించామని అన్నారు. జిల్లా లో ఉన్న సెంట్రల్ టూల్ డిజైన్ సెంటర్ కు కేంద్రం నుంచి నిధులు సాధించేలా ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రాబోయే రబీ సీజన్ లో ధాన్యం కొనుగోలు రవాణా కోసం వినియోగించే వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలల్లో అందించే మధ్యాహ్నం భోజన నాణ్యతను జిల్లా అధికారులు పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నామని, 45 లక్షల రూపాయలతో ప్రతి ప్రభుత్వ పాఠశాలకు గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని అన్నారు.వైరా మున్సిపాలిటీ పరిధిలో 3 వారాల వ్యవధిలో చెరువు పక్కన వేస్తున్న డంప్ తొలగించాలని,రోడ్డు పక్కన చెత్త డంప్ చేయరాదని అన్నారు.జిల్లాలో పోడు పట్టాలలో బోర్లు వేసుకునేందుకు కొన్ని చోట్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని వీటిని పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అవసరమైన వసతుల అంశాలకు సంబంధించి తయారు చేసిన సంక్షిప్త నివేదిక ప్రజాప్రతినిధులకు అందించాలని,వీటిని ప్రభుత్వం ద్వారా మంజూరు అయ్యేలా ప్రజాప్రతినిధులు తమ వంతు ప్రయత్నం చేయాలని కలెక్టర్ కోరారు.జిల్లాలో 9 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ చేపట్టేందుకు పటిష్ట కార్యాచరణ చేపట్టామని, దీని వల్ల మహిళల్లో సర్వైవల్ క్యాన్సర్ రాకుండా చేయవచ్చని తెలిపారు. ఆర్.ఓ.బీ పనులు, టోల్ టెండరింగ్ పనులు సమాంతరంగా జరగాలని అన్నారు. మార్చి 20 నాటికి జిల్లాలో అత్యధికంగా ప్రమాదాలు జరిగే 30 జంక్షన్ లలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ కు అవసరమైన చర్యలు పూర్తి చేస్తామని తెలిపారు.వైరా పట్టణ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు అనువైన స్థలం కేటాయింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం స్థానంలో నూతనంగా ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ జి రాంజీ పథకం వల్ల గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ కూలీలకు పని వేళలు ఏమైనా తగ్గాయా స్టడీ చేసి రిపోర్ట్ అందించాలని కోరారు.జిల్లాలో మంజూరు అయిన ఉపాధి హామీ పనులు, వాటి పురోగతి మనకు ఇంకా రావాల్సిన పెండింగ్ బకాయిల అంశం ఎప్పటి కప్పుడు ఫాలో అప్ చేయాలని అన్నారు. .వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాలు పొందిన రైతులు బోర్లు వేసేందుకు, కరెంట్ పెట్టుకునేందుకు ఇబ్బందులకు గురి కాకుండా చూడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు కొంత మందికి నిర్మాణం మధ్యలో ఎల్ 1 నుంచి ఎల్ 3 మార్చడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారని,మొదటి దశలో మంజూరు చేసిన ఇండ్లు వర్షాకాలం రాకముందే పూర్తయ్యే విధంగా కృషి చేయాలని కోరారు.సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ సత్తుపల్లి ఆసుపత్రి సెక్యూరిటీ గార్డ్స్ డిప్యూటేషన్ పై మరో చోట పని చేయడం వల్ల చాలా ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు.సత్తుపల్లి ఆసుపత్రికి కేటాయించిన అంబులెన్స్ డ్రైవర్ పోస్ట్ శాంక్షన్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, మున్సిపల్ చైర్ పర్సన్లు, సర్పంచులు, జిల్లా అధికారులు, దిశ కమిటీ సభ్యులు,మునిసిపల్ కమీషనర్లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు అభివృద్ధి చరిత్ర రాష్ట్రానికే ఆదర్శం ఎమ్మెల్యే రాగమయి





(మొదటి పేజీ తరువాయి...)

చాలా ఇబ్బంది పడుతుంటే, గమనించిన గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లగా, వారి కోసం ఎన్ని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తే వారి బాగుంటుంది అని అడగటంతో 67 ఇండ్లకు కావాలని కాంగ్రెస్ నాయకులు సమాచారం అందించగా,వారికి 67 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారు. శుక్రవారం ఆమె వాటి ప్రారంభోత్సవానికి కొత్తూరు గ్రామం చేరుకోగా గ్రామస్తులంతా పూల వర్షం తోటి,మేళతాళాలతో సుమారు కిలోమీటర్ వరకు అభినందనలతోటి ఆర్థిక స్వాగతం పలికారు. ముందుగా ఇందిరమ్మ ఇంటిని సీఎం రేవంత్ రెడ్డి,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే ఫోటో తోటి నిర్మాణం పూర్తయిన ఇండ్లను ప్రారంభించారు. రూ.. 15 లక్షలు తోటి సిసి రోడ్లను శంకుస్థాపన చేశారు. గ్రామానికి సీసీ కెమెరాలు కావాలని గతంలో దాతలు సహకరించాలని సర్పంచ్ అయినం పూడి శ్రీనివాసరావు,ఉప సర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి పాలకవర్గ సభ్యులు దాతలు కావాలని కోరగా,కే కృష్ణ ఆర్టీసీ డ్రైవర్, కూరపాటి శ్రీనివాసరాజు, గ్రామస్తులు బొమ్మా రెడ్డి శివ కుమార్ రెడ్డి, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి వారి దాతల సహకారంతో నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా,ఆమె వాటిని ప్రారంభించారు. అనంతరం రేకుల కాలనీగా ఉన్న దానిని ఇద్దరమ్మ.. రేవంత్ రెడ్డి కాలనీ గా నామకరణ ఆర్చిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ,ప్రతి నిరుపేద అభివృద్ధి చెందేది కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని, అందరూ నా మీద నమ్మకంతో ప్రమా ణం చేసి నన్ను గెలిపించారు,నేను అడిగిన విధంగా పంచాయతీలు, మున్సిపాలిటీలు గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. అభివృద్ధి మా బాధ్యత అంటూ మీకు ఏ సమస్యలున్నా 100% తీరుస్తానని ఇప్పటికే ఒక్కొక్క ఇంటిలో రెండు నుంచి మూడు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, మిగిలిందల్లా ఒక పెన్షన్ మాత్రమే ఉన్నదని, అది కూడా త్వరలో మంజూరు చేస్తామని అన్నారు. రూ..3.5 కోట్ల రూపాయలతో మంజూరు చేసిన తర్వాత సంవత్సరంలోపే వాళ్లు నిర్మాణం పూర్తి చేసుకోవడం వాటి గృహప్రవేశాలు నా చేతుల మీదుగా జరగటం చాలా అదృష్టమని అన్నారు. గ్రామస్తులందరూ స్మశాన వాటిక,11 కెవి వైర్లు ఇబ్బంది ఉన్నాయని చిన్న చిన్న సమస్యలు తెలియజేయడంతో వాటిని కూడా త్వరలో పరిష్కరించి పూర్తి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. 8,9 వార్డులలో సమస్యలు ఆమె దృష్టికి తీసుకెళ్లగా వాటిని కూడా తీరుస్తానని అన్నారు. పార్టీతో సంబంధం లేకుం డా నిరుపేద అయి ఉంటే చాలు అభివృద్ధికి కారకులు అవ్వాలని ,సంక్షేమ పథకాలు వారికే అందించాలని కాంగ్రెస్ పాలనలోనే ఇది సాధ్యమవుతుందని అన్నారు. రాబోయే జెడ్పిటిసి,ఎంపీటీసీ ఎలక్షన్లో ప్రతి ఒక్కరు సహకరించి మంచి మెజారిటీ అందించాలని వ్యక్తం చేశారు. అనంతరం పాలకవర్గం, గ్రామస్తులందరూ శాసన సభ్యురాలను మున్సిపల్ చైర్ పర్సన్ ను గజమాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మి ,ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కమల్ పాషా,గాదె చెన్నారావు,పాలకవర్గ సభ్యులు ఇటుకల గోపి, దేశి రెడ్డి సౌజన్య, కూరపాటి శ్యామల, తోగర్త రంగమ్మ, కోలికపోగు రాధ, 9 వ వార్డు కౌన్సిలర్ జగన్నాథం శ్రీను, దూదిపాల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు బొమ్మ రెడ్డి కేశవరెడ్డి,చిలుకూరి నర్సారెడ్డి,దేశరెడ్డి వెంకట్రామిరెడ్డి,బొమ్మ రెడ్డి చిన్న వెంకటరెడ్డి, అజయ్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, గ్రామస్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముందస్తు జాగ్రత్తలతో రోడ్డు ప్రమాదాల నివారణ

(మొదటి పేజీ తరువాయి...)

నిర్వహిస్తున్నఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వివరించారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసి, రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు, ప్రముఖులు, మీడియా,ప్రజాప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో రోడ్డు భద్రతలో తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది తమ ధ్యేయమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్లలో సీటు బెల్టులు పెట్టుకోకపోవడం, వాహనం నడుపుతూ సెల్ ఫోన్ వాడడం, మద్యం సేవించి నడపడం, సిగ్నల్ జంప్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటోల ఓవర్ లోడింగ్, ఎడమవైపు నుంచి ఓవర్ టేకింగ్ వంటి ప్రమాదకర అలవాట్లపై ఈ ప్రచారంలో ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు.

చలికాలంలో దట్టమైన పొగమంచు కారణంగా రోడ్డు,ఎదురుగా వచ్చే వాహ నాలు, పాద చారులు, జ ంతువులు, ట్రాఫిక్ సిగ్నల్స్ సరిగ్గా కనిపించవు. ముందున్న వాహనం లేదా ఆగి ఉన్నవాహనం ఎంత దూరంలో ఉందో అంచనా వేయడం కష్టమవుతుంది. ఈ నేపథ్యంలో, డ్రైవర్లు ఈ క్రింది జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలను సమర్థవంతంగా నివారించవచ్చని, వాన కాలం, చలి కాలంలో డ్రైవర్లు తీసుకోవలసిన కీలక జాగ్రత్తలు ముందుగానే ప్రయాణం మొదలు పెట్టండిపొగ మంచు వలన ఆలస్యం అయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి గమ్యస్థానానికి చేరుకోవాల్సిన సమయాన్ని దృష్టిలో ఉంచుకొని,నిర్ణీత సమయం కంటే కొద్దిగా ముందుగానే బయలుదేరండి.

తొందరపాటును నివారించడం ద్వారా డ్రైవింగ్ పై ఏకాగ్రత పెరుగుతుంది.అతివేగం, ఓవర్ టేకింగ్ కు దూరంగా ఉండండి0ముందున్న వాహనాలు, రోడ్డు స్పష్టంగా కనిపించనందున అతివేగం, ఓవర్ టేకింగ్ అత్యంత ప్రమాదకరం.

వేగంగా వెళ్లడం వలన వాహనం నియంత్రణ తప్పే ప్రమాదం ఉంది. ఓవర్ టేకింగ్ చేసేటప్పుడు ఎదురుగా ఉన్నవాహనం ఎంత దూరంలో ఉందో అంచనా వేయడం కష్టం.లో–బీమ్ లైట్లనే వాడండి పొగమంచులో హై–బీమ్ లైట్ల నుండి వచ్చే కాంతి విచ్చిన్నమై, ఎదురుగా చూడటం మరింత కష్టమవుతుంది. కాబట్టి, తప్పనిసరిగా లో–బీమ్,హెడ్ లైట్లను మాత్రమే వాడండి. ఫాగ్ లైట్లు ఉన్న యెడల, వాటిని కూడా ఉపయోగించాలి.ఇది మీ వాహనం ఎంత దూరంలో ఉందో ఇతరులకు స్పష్టంగా తెలుపుతుంది.సురక్షిత దూరాన్ని పాటించండి ముందు ఉన్న వాహనానికి, మీ వాహనానికి మధ్య తగినంత సురక్షిత దూరాన్ని ఉంచండి.

దీనివలన ముందు వాహనం సడన్ బ్రేక్ వేసినా, అంచనా తప్పినా దాన్ని ఢీకొట్టకుండా నివారించవచ్చు.నిర్దేశించిన లేన్లలోనే నడపండి ఇష్టం వచ్చినట్లు లేన్ క్రమశిక్షణ లేకుండా నడపడం వలన ముందున్న వాహనాలను గుర్తించడం కష్టమవుతుంది. నిర్దేశించబడిన లేన్లలో మాత్రమే వాహనాన్ని నడపండి.కిటికీ అద్దాలను కొద్దిగా దించండి వాహనాన్ని నడిపేటప్పుడు కిటికీ అద్దాలను కొద్దిగా దించడం వలన (పాక్షికంగా తెరవడం), పొగ మంచు ఒకేదగ్గర కేంద్రీకృతం కాకుండా విచ్ఛిన్నమవుతుంది. దాని వలన డ్రైవర్ దృష్టి మెరుగు పడుతుంది.ఎక్కువ పొగమంచు ఉంటే వాహనం ఆపండి కొన్నిసార్లు పొగ మంచు తీవ్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ముందు ఉన్న వాహనాలు, రోడ్డు సరిగ్గా కనిపించకపోతే,గమ్యస్థానానికి వెళ్లాలనే తొందరలో తప్పులు చేయకుండా,సురక్షిత ప్రదేశంలో కాసేపు వాహనాన్ని ఆపివేసి, మళ్లీ ప్రయాణం కొనసాగించండి.అద్దాలను శుభ్రంగా ఉంచుకోండి పొగమంచు అద్దాలను కవర్ చేయడం వలన డ్రైవర్ దృష్టి తగ్గుతుంది.

మీ వాహనం యొక్క ముందు, వెనుక కిటికీ అద్దాలను శుభ్రంగా ఉంచుకోండి.అవసరాన్ని బట్టి వైపర్లను, డీఫ్రాస్టర్లను వాడుతూ అద్దాలను స్పష్టంగా ఉండేలా చూసుకోండి.ఇండికేటర్లను ముందుగా ఉపయోగించండి

మీరు ఎటువైపు వెళుతున్నారో వెనుక వచ్చే వాహనానికి ముందుగానే తెలిసేలా ఇండికేటర్లను ముందుగా ఉపయోగించండి. వెనుక వచ్చే డ్రైవర్లకు నిర్ణయం తీసుకోవడానికి తగినంత సమయం ఇచ్చేలా సంకేతం అందించండి.సడన్ బ్రేకింగ్ నివారించండి. చలికాలంలో రోడ్డు తడిగా ఉండి, వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఎక్కువ. బ్రేకులను నెమ్మదిగా, జాగ్రత్తగా అప్లై చేయండి. సడన్ బ్రేకులు వేయడం వలన వాహనం అదుపు తప్పే ప్రమాదం ఉంది. నిర్దిష్టమైన వేగంతో వాహనాలను నడపడం ద్వారా స్కిడ్ కాకుండా నివారించవచ్చు.

తెలంగాణ పోలీసు శాఖ చేసిన ఈ సూచనలను ప్రతి వాహనదారుడు తప్పక పాటించి, తమ ప్రయాణాన్ని సుర క్షిత ంగా, విజ య వ ంత ంగా ముగించాలని విజ్ఞప్తి.కార్యక్రమంలో ఆర్టీవో జగదీశ్, ఏసీపీలు తిరుపతి రెడ్డి,రమణమూర్తి, శ్రీనివాసులు,కాలేజ్ చైర్మన్ నవీన్ సిఐలు ముర ళి, రాజు, స ంజీవ్, స త్యనారాయణ పాల్గొన్నారు.

# అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రతిపక్ష నాయకులపై మోడీ ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయిస్తుంది

- ఢిల్లీ లో 4వ రోజు యువజన కాంగ్రెస్ శాంతియుత నిరసన కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్





**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:** ప్రజల హక్కుల గురించి న్యాయంగా ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులపై, సమాధానం చెప్పటం చేతకాని బిజెపి ప్రభుత్వం అకారణంగా కేసులు బనాయిస్తుందని ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా వేజండ్ల మాట్లాడుతూ భారత దేశ పౌరుల హక్కులను పణంగా పెట్టి ప్రపంచ దేశాలతో మోడీ ప్రభుత్వం చీకటి ఒప్పందాలు చేసుకుందని, ఈ వైఖరిని తప్పుపడుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నించి నందుకు అఖిలభారత యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయభాను చిబ్ ను ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, ఎటువంటి ఆధారాలు లేకుండా గత ఐదు రోజుల క్రితం అరెస్టు చేసి ఇప్పటి వరకు విడుదల చేయకపోవడం దారుణమని, ఈ అరెస్టుకు నిరసనగా గత నాలుగు రోజులు నుండి న్యూఢిల్లీలోని యువజన కాంగ్రెస్ కార్యాలయంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి తో కలిసి వేజండ్ల సాయి తన బృందంతో ఆందోళన చేస్తున్నారని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరి విడనాడి అఖిల భారత యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయభాను చిబ్ ను బేషరతుగా విడుదల చేయకపోతే రెండు రోజుల్లో జంతర్ మంతర్ వద్ద ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని సాయికుమార్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో స్టేట్ సెక్రటరీ జెర్రిపోతుల అంజనీ, ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# కరుణగిరి యూత్ క్రికెట్ టోర్నీ బ్రోచర్ ఆవిష్కరించిన ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** ఎదులాపురం మున్సిపాలిటీ కరుణగిరి యూత్ ఆధ్వర్యంలో మార్చి 1వ తేదీ నుంచి పాలేరు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్ బ్రోచర్‌ను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ పోటీలు కేంద్రీయ విద్యాలయ రోడ్ మైదానంలో జరుగనున్నాయి.టోర్నీ నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ యువనేత ఏనుగు మహేష్ ఆధ్వర్యంలో ఎంపీని వారి నివాసంలో కలసి బ్రోచర్‌ను విడుదల చేయించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు ఇటువంటి టోర్నమెంట్ల నిర్వహణ అవసరమని పేర్కొంటూ..పోటీలు విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులు అక్కిరాజు నరేష్, పీ.సంపత్, జి. శ్రీకాంత్, నాయుడు, పవెల్, తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత ఎస్ సి,ఎస్ టి చైర్మన్, సి డబ్ల్యూ సి సభ్యులు కొప్పుల రాజును మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా రాజకీయ నేపద్యం పై ప్రసంగించిన నూతి సత్యనారాయణ గౌడ్ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న సంఘటన్ శ్రీజన్ అభియాన్ తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణా తరగతుల ఏడవ రోజున అతిదిగా హాజరైన కొప్పుల రాజు సుమర్యాద పూ ర్వకంగా కలిసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయ ణ గౌడ్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పోరాటాల పురిటి గడ్డ అని భూస్వామ్య వ్య తిరేక పోరాటం,రైతు ఉద్యమం ఇలా అనేక పోరాటాలకు పెట్టని కోట అని, ఒకప్పుడు కమ్యూనిస్టుల కంచుకోట గా ఉండేదని క్రమేపి ఖమ్మం జిల్లా కాంగ్రె స్ కంచుకోటగా మారటానికి అనేక మంది నాయకుల,కార్యకర్తల త్యాగఫలం ఉ న్నదని ఈ రోజు శిక్షణలో భాగంగా ఖమ్మం జిల్లా రాజకీయాలపై ప్రసంగించారు.

# మంత్రి తుమ్మలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తొలి వెలుగు రఘు వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి కాంగ్రెస్ నాయకులు

**రఘునాధపాలెం ప్రజా జ్యోతి:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూట్యూబ్ తొలివెలుగు రఘు పై చర్యలు తీసుకోవాల్సిందిగా రఘునాధపాలెం మండల కాంగ్రెస్ నాయకులు తుమ్మల అభిమానులు ఈరోజు రఘునాధపాలెం మండలం పోలీస్ స్టేషన్లో సిఐ ఫిర్యాదు చేశారు గత 40 సంవత్సరాల నుండి రాష్ట్ర జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జీవితం తెరిచిన పుస్తకం అని ఎప్పుడు అభివృద్ధి గురించి ఆలోచించే తుమ్మలపై రఘు చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని తెలుపుతూ రఘునాధపాలెం మండలం సిఐ కాంగ్రెస్ నాయకులు లికిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు ఈ కార్యక్రమంలోరఘునాథపాలెం మండలం సీనియర్ నాయకులు మరియు అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు తుమ్మల అభిమానులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రారంభమైన ప్రత్యేక ఉపవాస ప్రార్థనలు

- ఉపవాస ప్రార్థనలను ప్రారంభించిన ఖమ్మం పీఠ కాపరి డాక్టర్ శ్రీశ్రీ సగిలి ప్రకాష్ బిషప్
- వాక్య పరిచర్యలు అందించిన ప్రఖ్యాత ఏసుక్రీస్తు సువార్త బోధకులు డివైన్ మెర్సి మంగళగిరి విసి ఫాదర్ జైసన్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక కరుణగిరి మహోత్సవాలలో భాగంగా శుక్రవారం ప్రార్థనలను ఖమ్మం పీఠ కాపరి బిషప్ డాక్టర్ తగిలి ప్రకాష్ ప్రారంభించి ఈ కార్యక్రమాల్లో అందరూ పాల్గొని దేవుని కృపలో అందుకోవాలని ఆహ్వానించి అందరికీ ఆశీర్వాదాలు అందజేసినారు.తదుపరి మంగళగిరి డివైన్ మెరిసి విసి ఫాదర్ జై సన్ వాక్య పరిచర్యను అందజేస్తూ వారి టీం బోధకులైన సిస్టర్ పునీత పౌస్టీన ద్వారా బయలుపరిచిన విషయాలు తెలియపరిచినారు అవి కరుణ కోసం ఆ దేవుని వైపు చూచి ప్రార్థించగా అంధుడైనభక్తిమఇ స్వస్థత పొందినాడని తెలియపరిచినారు.ప్రార్థన జీవితము లేని వారు ఈ ఆపత్కాలంలో కరుణ కోసమో ప్రతి ఒక్కరూ ప్రార్థించాలని వారిలో ఉన్న పాపపు ముద్ర తొలిగి పరలోకమునకు చెందిన ముద్ర కోసం జారించాలని నిన్నునన్ను బతికించేది ఆ యొక్క దేవుని యొక్క కృప మాత్రమేపర్వత్ పర్వతములు గతించిన తుప్పలు చెల్లించిన గాక కానీ అని దేవుని ప్రేమ నిన్ను శాశ్వతమైన హస్తముగా ఆదరించును అని తెలియపరిచినారు. కనుక మనమందరము ధ్యానించాలిఅందరిని కోరినారు.ఈ కార్యక్రమంలో కరణగిరి డైరెక్టర్ రెవరెండ్ ఫాదర్ జానీస్, ఫాదర్ విన్సెంట్ , ఫాదర్ కొమ్ము ఆంథోనీ,ఫాదర్ ఎలియాస్ ఫాదర్ యాంజిలో ఫాదర్ అంతోని తదితరులు ఈ యొక్క వాక్య పరిచర్య కార్యక్రమ ప్రారంభంలో పాల్గొన్నారు.సాయంత్రము భద్రాచలం విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ విన్సెంట్ దివ్య బలి పూజను సమర్పించినారు.అనంతరం వివిధ విచారణ ప్రాంతాల నుండి వచ్చిన వారికి గ్రూప్ డాన్స్ పోటీలు ఫాదర్ పౌల్ రాజ్ , ఎం ప్రసాద్.ఎం.బాబురావు లు నిర్వహించడం జరిగినది.

# వైరా మత్స్య అభివృద్ధి కార్యాలయంలో ఏసీపీ దాడులు



**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి:** వైరాలోని మత్స్య శాఖ అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు విధుల పట్ల నిర్లక్ష్యం రికార్డుల నిర్వహణలో లోపాలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు ఏసిపి డిఎస్పి రమేష్ నేతృత్వంలో ఈ దాడులు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు కోసం ఏ అధికారి లేదా సిబ్బంది లంచం డిమాండ్ చేస్తే వెనకాడకుండా టోల్ ఫ్రీ నెంబర్ 1064 ఫిర్యాదు చేయాలని కోరారు ఎసిపి తనిఖీల్లో అనేక అవకతవకాలులబయటపడుతున్నట్లు శుక్రవారం సాయంత్రం వరకు జరిగిన తనిఖీల్లో వచ్చిన సమాచారం. వైరా ప్రాజెక్టుతో పాటు మరో 11 చెరువుల అభివృద్ధి, వైరా ఎఫ్ డి ఓ పరిధిలో ఉన్నాయి.

# కేజ్రీవాల్ పై కేసులు బీజేపీ కుట్ర



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి:** ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ పై తప్పుడు కేసులు బీజెపీ కుట్రేనని ఆన్ఆద్మీపార్టీ పాలేరు ఇంచార్జీ పసుమర్తి శ్రీనివాస్ పేర్కొన్నారు.మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... ఢిల్లీ లిక్కర్ స్కామ్లో కేజ్రీవాల్ న్యాయస్థానం క్లీన్చిట్ ఇచ్చిందని అన్నారు. నీతి, నిజాయితీగా ఉన్న వారిని దెబ్బతీయాలని బీజెపీ అనేక కుట్రలు పన్నారని అన్నారు. కానీ ప్రజాస్వామ్యంలో న్యాయం గెలిచిందని పేర్కొన్నారు. న్యాయస్థానం తీర్పుతో బీజెపీ కి చెంప పెట్టు అన్నారు. బీజెపీ ని త్వరలోనే ఆఫ్ పార్టీ ఉడేస్తుందని అన్నారు. త్వరలో జరగనున్న 5 రాష్ట్రాలలో 'బీజేపీ కి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. రాజ్యంగ వ్యవస్థలను వాడుకుని ప్రజల నిధులు దుర్వినియోగం చేస్తూ ప్రజాస్వామ్యం ను భూనీ చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా బీజేపీ తీరు మారాలని... ప్రజా సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలని సూచించారు.

# ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి

- ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ చైర్మన్. రంగా హనుమంతరావు





**మధిర ప్రజా జ్యోతి:** శ్రీ వాసవి కన్యాకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ఎరుపాలెం మండలం ములుగుమాడు గ్రామ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన మైలవరపు సత్యనారాయణ గారిని సత్కరించడం జరిగినది.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు రాజకీయంగా మరింతగా ఎదిగి ప్రజాక్షేత్రంలో తమ ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఉన్న పేద ఆర్యవైశ్యులను ప్రతి ఒక్కరూ ఆదుకుని అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ఆర్యవైశ్యులు సేవా కార్యక్రమాల్లో ముందుండి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఐక్యతతో ముందుకు సాగితే ఆర్యవైశ్యుల శక్తి మరింత బలపడుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు,వనమా వేణుగోపాలరావు,కురువెళ్ళ వెంకటపురుషోత్తమరావు,పుల్లఖండంసత్యనారాయణమూర్తి,గుండెలముత్తయ్య, వంగవేటి రాజశేఖర్,దాచేపల్లి రాము, కాజా చక్రధరరావు,నేరెళ్ల శ్రీనివాసరావు,చల్లా సుధాకర్,భవిరిశెట్టిసాంబశివరావు,వేముల నవీన్ కుమార్,కొల్లాశ్రీనివాసరావు,కేతెపల్లి సురేష్,కొత్తమాసురామారావు,సముద్రాల పాపారావు,చలువాది కృష్ణమూర్తి ఆర్టీసీ రిటైర్డ్,పల్లపోతు లీలావతి, పల్లపోతు గోపాలకృష్ణమూర్తి,జంగాల మురళి, జల్లారాధాకృష్ణమూర్తి, వందనపు శ్రీనివాసరావు మెడికల్,వందనపు షర్మిల, అనుమోల మంగతాయారు తదితరులుపాల్గొన్నారు.

## ఢిల్లీ సత్యగ్రహ దీక్షలో అంజిని




**నేలకొండపల్లి, ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి:** ఢిల్లీ లో జరిగిన సత్యగ్రహాదీక్ష లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజిని పాల్గొన్నారు. ఏఐ సమ్మిట్ సందర్భంగా యువజన కాంగ్రెస్ ను దేశ వ్యాప్తంగా దోషిగా చిత్రకరించే ప్రయత్నంలో అక్రమ అరెస్ట్లు చేయటాన్ని నిరసిస్తూ ఢిల్లీ లో చేపట్టిన సత్యగ్రహ దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంజిని మాట్లాడారు... జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాను చీబ్ ను అక్రమంగా అరెస్ట్ చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. ఢిల్లీ లో గత నాలుగు రోజులుగా దీక్షలు చేపట్టినట్లు తెలిపారు. దశల వారీగా రాష్ట్రంలో కూడ ఆందోళనలు చేపడతామని పేర్కొన్నారు.

## ఖమ్మం వెలుగు మట్ల లోకూల్చేసిన ఇండ్లను పరిశీలిస్తున్న సిపిఎం మండల కమిటీ



**కామేపల్లి ప్రజా జ్యోతి :** కామేపల్లి మండల సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం ఎలుగుమట్లలో కూల్చేసిన ఇండ్లను పరిశీలించటం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు గారు మాట్లాడుతూ పేదల ఇండ్లను కూల్చడం బాధాకరమని అన్నారు తక్షణమే అర్హులైన పేదలందరికీఇందిరమ్మ ఇండ్లను ఇచ్చి ఆదుకోవాలని లేని పక్షంలో బాధితులందరినీ సమీకరించికలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు తెలియజేశారు .బాధితులు ఎండలో గత నాలుగు రోజులుగా కూడు గూడు లేకుండాఎండలో రాళ్లలో నివాసం ఉంటున్నారని చిన్నపిల్లలకు ఆహారం దొరక్క చాలా ఇబ్బంది పడుతున్నారని ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు కల్పించుకొని అర్హులైన ప్రజలకు స్థిర నివాసం ఏర్పరచాలని వారు కోరారు .ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల సిపిఎం పార్టీ మండల కమిటీసభ్యులు బాదావత్ శ్రీనివాస్ మరియు అడపా ఉపేందర్ కొంతమంది సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ గుడి వద్దబోరింగ్ రిపేర్ చేపించిన సర్పంచ్

- ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ లూసి



**కామేపల్లి ప్రజా జ్యోతి:** కామేపల్లి మండలంలోని ముచ్చర్ల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ముత్యాలమ్మ గుడి దగ్గర బోరింగు రిపేరు చేయించారు మెకానిక్ లక్ష్మీనారాయణ ద్వారా బోరింగ్ ని రిపేర్ చేయడం జరిగింది.ముచ్చర్ల గ్రామ ప్రజలు సర్పంచ్ అయినా జాటో తు లూసి ని అభినందించారు.ఈ కార్యక్రమంలో ముచ్చర్ల గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పి.వి.ఎన్ కాలనీ సమస్యలు పరిష్కరిస్తాం... ఏ.ఎం.సి దోమా

- ఐ.ఎన్.టియూ.సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు



**సత్తుపల్లి ఫిబ్రవరి27(ప్రజా జ్యోతి ):** సత్తుపల్లి శాసనసభ సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశానుసారం శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో సింగరేణి పి.వి.ఎన్ కాలనీ సందర్శించినారు. ఇటీవల సమస్యలు ఉన్నాయని డాక్టర్ మట్టా ను కలవడం తో సందర్శించారు. ముఖ్యంగా కాలనీలో ఉన్న కుక్కల బెడద ఎక్కువగా ఉన్నది,చిన్న పిల్లలు బయటికి వెళ్తే వారిని కరువటం జరుగుతుంది అని,కాలనీ మహిళలు వారికి విన్నవించారు.అలాగే కాలనీ వాసులు బయటకు వెళ్లాలంటే భయపడాల్సి వస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో గల కుక్కలను నుండి కాపాడాలని, కాలనీవాసులు కోరినారు. అలాగే కాలనీలో దోమలు ఎక్కువగా ఉన్నందున దోమల స్ప్రే కొట్టించవలసిందిగా తెలియజేశారు. దీనిపై వెంటనే దోమ ఆనంద్ బాబు స్పందిస్తూ కమిషనర్ తో ఫోన్లో మాట్లాడి,స్థానిక సమస్యని వివరించారు. కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ వీలైనంత తొందరలో ఈ కుక్కలని పట్టిస్తానని అన్నారు. అలాగే దోమల స్ప్రే ను వెంటనే కొట్టిస్తానని మాట ఇచ్చారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా, కాలనీవాసులకు అండగా ఉంటానని,ఆనంద్ బాబు హామీ ఇచ్చారు.

## ఘనంగా కందుకూరు వేంకటేశ్వరస్వామి తిరునాళ్ల రానున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి



**వేంసూరు ఫిబ్రవరి 27 ప్రజాజ్యోతి:** కందుకూరు గ్రామంలోప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న తిరునాళ్ల ప్రారంభం అయింది మండలం లో అతి పెద్ద తిరునాళ్లగా దీనికి ప్రసిద్ధి ఉంది ఇందులో భాగంగా శనివారం సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి పాల్గొని వెంకటేశ్వర స్వామి ఆల యు కమిటీ చైర్మన్ ప్రమాణస్వీకారానికి హాజరై తరువాత ఇందిర మ్మ ఇల్లు ప్రారంభం చేస్తారు కావు న వెంసూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,సర్పంచ్ లు,కార్యకర్తలు,అభిమానులు,ప్రజలు విరివిగా రావాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసాని చంద్రశేఖర్ చెప్పారు.

## మలుగుమాడులో వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ గంటా తిరుపతమ్మ



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:** నమశకం ఆధ్వర్యంలో, ఎర్రుపాలెం మండలం ములుగుమాడు గ్రామంలో పంచాయతీ కార్యాలయం నందు ఉచిత వైద్య శిబి రం ఏర్పాటు చేయడమైనది ఈ వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్పంచ్, గంట తిరుపతమ్మ గారు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా గ్రామాల్లోనే ఉచితవై శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్న నవశకం గ్రూపు సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ ఇలాంటి కార్యక్రమం మరెన్నో చేయాలని ఆమె కోరారు, ఈ కార్యక్రమంలో మేకల రమేష్ రేళ్ళ చర్ల, శ్రీనివాసరావు, రేళ్ళ చర్ల వీరభద్రరావు రేలచెర్ల నరసింహారావు, జిల్లేపల్లి బాబురావు గారు, ప్రభాకర్ గారు, పాలకవర్గ సభ్యులు ఆశ వర్కర్లు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్స్ లో మౌళిక వసతులు కల్పించాలి

- దిశ కమిటి సభ్యులు కట్టెకోల నాగార్జున



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి :** బోదులబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో మౌళిక వసతులు కల్పించాలని దిశ కమిటి సభ్యులు, బోదులబండ పంచాయతీ సర్పంచ్ కట్టెకోల నాగార్జున కోరారు. ఖమ్మం లో జరిగిన కమిటి సమావేశంలో పలు అంశాల ను లెవనెత్తారు. నేలకొండపల్లిలో ఆయన విలేకర్ల తో మాట్లాడా రు... ప్రభుత్వ హాస్పిటల్స్ లో వసతులు ఇంకా మెరుగుపరుచాలని కోరారు. రోజు రోజుకు రోగుల సంఖ్య పెరుగుతుందని పేర్కొన్నారు. అందుకే మౌళిక వసతుల పై దృష్టి సారించాలని కోరినట్లు తెలిపారు. కోదాడ–ఖమ్మం జాతీయ రహదారి లో గోకినేపల్లి వద్ద విద్యుత్ హైటెన్షన్ తీగల సమస్య ను వెంటనే పరిష్కరించాలని కోరారు. బోదులబండ–పైనంపల్లి రహదారి పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. మండలం లోని ప్రధాన సమస్యల పై దిశ కమిటి లో అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.